:: "సుందరకాండ పఠనం" - ప్రారంభంలో - గరుడ వాహన సంకీర్తన :: (25.07.2020)

01. పల్లవి : కడుదివ్య రూపమా గరుడ వాహనమా !
శ్రీహరి సేవా దీక్ష జ్ఞాన వైరాగ్య పక్ష !! !! కడుదివ్య !!

02. చరణం : పుట్టీ పుట్టగనే అపూర్వ యుక్తి యుక్తుడవై !
అమర లోకముల నుండి అమృతము తెచ్చితివి !
వినత దాస్యమూ బాపి విష్ణు దాసుడైనావు !
అన్నీ కల్పాలలో వైకుంఠు సేవలో !! !! కడుదివ్య !!

03. చరణం : శ్రీ తులసీ మాలికలు వరలక్ష్మి హారాలు !
వనమాలి ఎద దాల్చి శ్రీనాధుడయ్యాడు !
నీ తనువుపై నిలిచి నిఖిల లోకాలు బ్రోచు !
పెరియ తిరువడి నీది పెరుమాళ్ళు కొలువులో !! !! కడుదివ్య !!

04. చరణం : నానా మహిమాన్వితుడా నాగాలంకృత దేహ !
పూని ఉపరిచర వసువును బ్రోచిన మహానుభావ !
పన్నగ కాళేంద్రునీ పారద్రోలినావు !
ఆ మిన్నేరును ఈ వసుధన మిన్నగా నిలిపావు !! !! కడుదివ్య !!

- - -

Scanned with CamScanner